క్లుప్తంగా

ఎంపీని కలిసిన నాయకులు



ఎంపీ డీకే అరుణకు
పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

షాద్‌నగర్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఎంపీ డీకే అరుణను శనివారం కలిశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల ఎంపీ నివాసంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్‌సింగ్, లష్కర్ నాయక్, నర్సింహ, బల్వంత్‌రెడ్డి, అశోక్, రాజు, మహేందర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, మల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, గణేశ్, కృష్ణ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్: పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో శనివారం స్వామివారి పల్లకీసేవ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, కృష్ణ, ప్రమోద్, సునీల్‌పంతుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. పల్లకీ సేవ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీశైలంగౌడ్, వసంతరావు, అన్నారం రఘుగౌడ్, రమేశ్, చెట్ల వెంకటేశ్, రఘునందన్ రెడ్డి, శ్రీనివాస్, కిషన్‌నాయక్, రాఘవేందర్, లక్ష్మీకాంత్, కృష్ణయ్య, కృష్ణాచారి, శంకరయ్య, బచ్చన్న, యాదగిరి, ప్రవీణ్‌గౌడ్, సత్తయ్య, గోరియానాయక్, సుధాకర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల పాదయాత్ర ప్రారంభం



జెండా ఊపి పాదయాత్రను
పారంభిస్తున్న ఎమ్మెల్యే

నందిగామ: స్వామి శరణం.. అయ్యప్ప శరణు.. శరణు అయ్యప్ప.. అంటూ అయ్యప్ప స్వాములు చేపట్టిన మహాపాద యాత్రను మండల పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం ప్రారంభించారు. అంతిరెడ్డిగూడకు చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ అంజియాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో పలువురు మాలధారులు అయ్యప్ప మాలను ధరించి నందిగామ నుంచి శబరిమల వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కఠిన నియమాలతో అయ్యప్ప మాల ధరించిన స్వాములు 41రోజుల పాటు దీక్షలో ఉండి స్వామి భక్తిలో ఉంటారన్నారు. నందిగామ నుంచి శబరిమల వరకు చేపట్టిన పాదయాత్ర స్వామి కృపతో సాఫీగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో గురుస్వామి గిరిషన్‌నాయర్, తుమ్మల నర్సింహాయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింహాయాదవ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లి కుమార్‌గౌడ్, అప్పారెడ్డిగూడ మాజీ ఉపసర్పంచ్ సీతారాం, నాయకులు చిందం నర్సింహ తదితరులు ఉన్నారు.

డీఎస్పీ ప్లీనరీని విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

కొందుర్గు: హైదరాబాద్‌లోని ఆదిబట్లలో ఆదివారం నిర్వహించే ధర్మ సమాజ్ పార్టీ మొదటి ప్లీనరీని విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు భిక్షపతి కోరారు. శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్లీనరీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 90 శాతం జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రాజ్యాధికారం కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ డీఎస్పీ అన్నారు. స్వరాజ్యం ద్వారానే రాష్ట్రంలోని మూడుకోట్ల మంది జీవితాలలో వెలుగులు నిండుతాయన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే ప్లీనరీకి రాష్ట్ర ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు పెంటయ్య, మండల కన్వీనర్ రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

పడకేసిన ప్రత్యేక పాలన!

- గ్రామాల్లో నిలిచిన పారిశుద్ధ్య పనులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్లు



చేవెళ్లలో రోడ్డుపక్కనే దర్శనమిస్తున్న చెత్తాచెదారం

చేవెళ్ల: ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాల్లో సమస్యలు తిష్ట వేశాయి. ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారు. ప్రజాప్రతినిధుల పాలనలో సర్పంచ్‌లు నిధులు లేకపోయినా సొంత డబ్బులు సైతం ఖర్చు చేసి ప్రజా సమస్యలు తీర్చేవారు. ఇప్పుడు గ్రామాల్లో నెలకొంటున్న సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం నుంచి నిధులు వస్తే కాని ఎలాంటి పనులు ప్రత్యేకాధికారులు చేయలేని పరిస్థితి. దీంతో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా మారింది. కనీస సౌకర్యాలైన పారిశుద్ధ్య సమస్యలు, రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ సమస్యలు గ్రామాల్లో ప్రధానంగా కనిపిస్తున్నాయి. పట్టించుకునే వారు లేక రోడ్లపక్కనే చెత్త వేస్తున్నారు. ప్రత్యేకాధికారులకు సరిపడా నిధులు ఇచ్చి పనులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అరకొర నిధులతో పంచాయతీలు విలవిల

గ్రామ పంచాయతీలకు నిధుల కొరత వేధిస్తోంది. వచ్చే అరకొర నిధులతో పంచాతీయ కార్మికుల జీతాలకే సరిపోతున్నాయని, గ్రామాల్లో ఎలాంటి పనులు చేపట్టాలన్న నిధుల కొరత వేధిస్తుందని ప్రత్యేకాధికారులు వాపోతున్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల మాట దేవుడెరుగు.. కనీసం పారిశుద్ధ్య సమస్యలు నిర్వహించలేని దుస్థితిలో అనేక పంచాయతీలు ఉన్నాయి. మేజర్ పంచాయతీలు మినహా చిన్ని చిన్న పంచాయతీల పరిస్థితి అధ్వానంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవటంతో గ్రామాలకు వచ్చే టీడీలు, 15వ ఆర్థిక సంఘం నిధులు సక్రమంగా రావటం లేదని వాపోతున్నారు. చేవెళ్ల డివిజన్‌లోని చేవెళ్లలో 37 పంచాయతీలు, షాబాద్‌లో 41, మొయినాబాద్ 28, శంకర్‌పల్లి 25 పంచాయతీలు ఉన్నాయి. వీటితో పాటు 49 అనుబంధ గ్రామాలు ఉన్నాయి. అరకొర నిధులతో ఎన్నో పంచాయతీలు సమస్యలను పరిష్కరించలేక ఇబ్బందులు పడుతున్నాయి.

చర్యలు తీసుకుంటున్నాం



గ్రామాల్లో సమస్యలు లేకుండా ప్రత్యేకాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు లేకపోవటంతో కొంత ఇబ్బందిగా ఉన్నప్పటికీ గ్రామాల్లో కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు సమస్యలపై దృష్టి సారిస్తున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు లేవు కాని కనీస సౌకర్యాల సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

– హిమబిందు, ఎంపీడీఓ

పేద విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట



హాస్టల్‌లో సంబురాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్

షాద్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ అన్నారు. ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో శనివారం విద్యార్థినులు సంబురాలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అందె మోహన్ మాట్లాడుతూ.. విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు, పేద విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగానే హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. గత ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను సీఎం నెరవేరుస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

షాబాద్: మండలంలోని తిమ్మారెడ్డిగూడ మాజీ సర్పంచ్ మద్దూరి శకుంతలపాండు అత్త పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలిసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య శనివారం ఆమె మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

ఘనంగా సమాధుల పండుగ



సమాధుల వద్ద పూజలు చేస్తున్న క్రైస్తవులు

కందుకూరు: మండలంలోని జైత్వారం పరిధిలోని కేకే బస్తీలో శనివారం సమాధుల పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. నేదునూరు చర్చి ఫాదర్ శామల మైకేల్ ఆధ్వర్యంలో అందరూ గ్రామం సమీపంలోని తమ తమ కుటుంబీకుల సమాధుల వద్దకు చేరి ప్రత్యేకంగా పూజలు చేశారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో స్థానిక నాయకుడు దుగ్గింపూడి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

సేవాగుణం అలవర్చుకోవాలి



నిర్వాహకులకు విరాళం అందిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి

నందిగామ: ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి అన్నారు. మండల పరిధి మొదళ్లగూడలోని ఎమ్మెల్సీ నివాసంలో ఫరూఖ్‌నగర్ మండలం కడియాల కుంటలో నూతనంగా నిర్మిస్తున్న సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి శనివారం ఎమ్మెల్సీ రూ.2,22,222ల నగదును నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమకు వీలైనంతలో సేవ చేయాలని సూచించారు. దేవాలయాలను నిర్మించి వదిలేయొద్దని, నిత్యం ధూప దీపం నైవేద్యాలు సమర్పించాలన్నారు. కార్యక్రమంలో ఉప్పరిగడ్డ మాజీ సర్పంచ్ సునితచందునాయక్, మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ, మాజీ ఉపసర్పంచ్ రెడ్యానాయక్, మామిడిపల్లి మాజీ ఎంపీటీసీ కాట్న మాధవిరవీందర్, నాయకులు సేవ్యానాయక్, చందూలాల్, రమేశ్, తావ్‌సింగ్, రాంచందర్, నరేందర్ పీర్యా, శంకర్, రవీందర్, మల్లేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ప్రోత్సాహం

ఎమ్మెల్యే కాలె యాదయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్‌రూరల్: రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలతో పాటు నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్వయం ఉపాధి కోసం నిరుద్యోగులు ఎంచుకున్న వ్యాపారాలను అభివృద్ధి చేసుకునే దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. హిమాయత్‌నగర్ చౌరస్తాలో మొయినాబాద్ మండల పరిషత్ మాజీ కో–ఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఏర్పాటు చేసిన సిల్వర్ ట్రాక్ కారు బేకర్స్ స్వయం ఉపాధి కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా స్వయం ఉపాధి కోసం నిధులు మంజూరు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మాక్ కాలేజ్ ఫార్మసీ కళాశాల చైర్మన్ జాకీర్ ఉస్మాన్ సాబ్, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మంజులరవియాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు మోత్కుపల్లి రాములు, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరియాదవ్, రాఘవేందర్, షాబాద్ దర్శన్, బాకారం మాజీ ఉపసర్పంచ్ ఎలిగేపల్లి శ్రీనివాస్‌యాదవ్, జెల్లాల మల్లేశ్, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును జయప్రదం చేద్దాం



గుంజల్‌పహాడ్‌లో పార్టీ సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న నాయకులు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్య

కొందుర్గు: బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య కార్యకర్తలకు సూచించారు. శనివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని గుంజల్‌పహాడ్, జాకారం గ్రామాల్లో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేసే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని, కష్టపడి పనిచేసిన కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భూపాలచారి, మండల కమిటీ అధ్యక్షుడు కుర్మయ్య, నాయకులు మారుతీ చారి, శ్రీశైలం, యాదయ్య, నరేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

షాబాద్: నేడు చేవెళ్లలో నిర్వహించే విద్యుత్ వినియోగదారుల సదస్సును వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని షాబాద్ ఏఈ కోటేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీ ఆదివారం చేవెళ్లలోని ఎలక్ట్రిసిటీ కస్టమర్ సర్వీస్ సెంటర్ వద్ద చేవెళ్ల సబ్ డివిజన్ పరిధిలోని చేవెళ్ల, షాబాద్ మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలపై ఫిర్యాదులు అందించి పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమానికి చేవెళ్ల ఏడీఏ రాజేశ్‌బాబు, చేవెళ్ల ఏఈ రాజేందర్, షాబాద్ ఏఈ కోటేశ్వర్‌రావులు హాజరవుతున్నట్లు తెలిపారు.

సమస్యలపై ఫిర్యాదు చేయండి

మొయినాబాద్: మొయినాబాద్, చిలుకూరు సబ్ డివిజన్‌ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయొచ్చని మొయినాబాద్ ఏఈ హమునాయక్, చిలుకూరు ఏఈ శివరామకృష్ణ శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయొచ్చన్నారు. మొయినాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు మొయినాబాద్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో, చిలుకూరు సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు హిమాయత్‌నగర్‌లోని కార్యాలయంలో ఫిర్యాదులు ఇవ్వాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

సద్వినియోగం చేసుకోవాలి

కేశంపేట: నేడు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏఈ ఈశ్వర్ తెలిపారు. ఉదయం 10.30 నిమిషాల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సమస్యలపై వినియోగదారుల నుంచి ఫిర్యాదులతో పాటు సలహాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పశువులకు టీకాలు తప్పనిసరి



చర్లగూడలో పశువుకు టీకా వేస్తున్న వైద్యుడు

పశువైద్యాధికారులు స్రవంతి, చంద్రశేఖర్‌రెడ్డి

షాబాద్: పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు వేయించాలని షాబాద్, రేగడిదోస్వాడ పశువైద్యాధికారులు స్రవంతి, చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చర్లగూడ, నాంధార్‌ఖాన్‌పేట్, ఏట్ల ఎర్రవల్లి, హైతాబాద్ గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశుపోషకులు తమ పశువులకు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తగా పశువులకు టీకాలు వేస్తే పశువులు ఆరోగ్యంగా, బలంగా తయారవుతాయన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL -CUM- JUDICIAL MAGISTRATE, RANGAREDDY DISTRICT AT: SHADNAGAR
O.S. No. 312 OF 2023

Between:
R. Suresh Reddy S/o. Purushothatm Reddy, Aged about 62 years, Occ: Doctor, R/o. 8-401, A.V Info Pride Apartments, Medipally, Uppal, Hyderabad. ...Plaintiff
AND
T. Sriram Reddy & others ....Defendants
To
1) T Sriram Reddy, S/o. Late Ramchandra Reddy, Aged about 57 years Occ: Business,
2) T. Vanitha, W/o. T. Sriram Reddy, Aged about 51 yearsOcc: Business,
Both are R/o Villa No. 28, Sri Sai Vihar, Ootpally, Kishanghar, Shamshabad, Hyderabad ...Defendants 1 to 2

Please take notice in the above suit filed by the above named plaintiff for Suit for partition and separate possession of suit property u/s 26 R/w Or.7 R. 1 & 2 of CPC against the defendants. Therefore the defendants No. 1 to 3 are directed to appear before the Hon'ble Court of Principal Junior Civil Judge -cum- Judicial Magistrate at Shadnagar either in person or through advocate on 08-11-2024 at 10:30 AM, failing which, the matter will be decided as per the documents available on record.

// BY ORDER OF THE COURT//
M/S. K. SURESH KUMAR SINGH
A.RAJANIKANTH GOUD
Advocates
(9247313294 / 7842213280)
1-1-251, Balaji Nagar Colony, Mohan Nagar, Kothapet, Hyderabad.

చినుకు పడితే చిత్తడే

షాబాద్: మండల వ్యాప్తంగా రెండు రోజులు కురిసిన చిన్నపాటి వర్షానికి మన్‌మర్రి, బోడంపహాడ్, అప్పారెడ్డిగూడ గ్రామాల్లో రోడ్లు బురదమయంగా మారాయి. ప్రజలు అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. ఇంకా వాహనదారుల అవస్థలు చెప్పలేం. ఏళ్లుగా రోడ్లు మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఇలా అధ్వానంగా మారాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



బురదమయంగా మారిన మన్‌మర్రి–బోడంపహాడ్ రోడ్డు

టీటీడీ సభ్యుడికి సన్మానం



నర్సిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న
నర్సింహాయాదవ్ తదితరులు

కేశంపేట: టీటీడీ బోర్డు సభ్యుడిగా ఇటీవల నియమితులైన నర్సిరెడ్డిని మండల మాజీ వైస్ ఎంపీపీ నర్సింహాయాదవ్ శనివారం టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ నుంచి టీటీడీ సభ్యుడిగా ఎంపికైన నర్సిరెడ్డిని కలిసి శాలువా, పూలతో సన్మానించారు. తిరుమలలో భక్తులకు ఇక్కట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా టీటీడీ సభ్యుడిని కోరినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుమ్మరి మహేశ్, అనేమోని కృష్ణ, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సదర్ సమ్మేళనం



సదర్ సమ్మేళనంలో దున్నపోతుల విన్యాసాలు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడలో సదర్ సమ్మేళనం ఘనంగా జరిగింది. దాసరి నారాయణకాలనీలో ఎనుగుల రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక యాదవులు దున్నపోతులతో నిర్వహించిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం సమ్మేళనంలో పాల్గొన్న అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపియాదవ్, మహేశ్వరి, మీర్‌పేట సీఐ నాగరాజు, ఎస్ఐ సుధాకర్, సంతోష్‌యాదవ్, మధుయాదవ్, పాలబోని గోపియాదవ్, కదారి మధు యాదవ్ పాల్గొన్నారు.